క్లుప్తంగా

కనుల పండువగా శివపార్వతుల కల్యాణం



చందుర్తి: మండలంలోని మూడపల్లి శివాలయంలో శివపార్వతుల కల్యాణం సోమవారం కనుల పండువగా జరిగింది. గ్రామానికి చెందిన పుల్కం నర్సవ్వ–దేవయ్య దంపతులు పుస్తెమట్టెలు, పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించా రు. భక్తులకు జక్కుల మంజుల లింగారెడ్డి దంపతులు అన్నదానం చేశారు. మాజీ ప్రజాప్రతి నిధులు,కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

పాడి రైతులను ఆదుకోవాలి



కలెక్టరేట్ వద్ద రైతులు

ఎల్లారెడ్డిపేట: పాడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎల్లారెడ్డిపేటకు చెందిన కరీంనగర్, విజయ డెయిరీల రైతులు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు విన్నవించారు. ప్రభుత్వం లీటర్ పాలకు రూ.5 ప్రోత్సాహం ప్రకటించి విడుదల చేస్తే ఇప్పటి వరకు అవి తమ ఖాతాల్లో జమ కాలేదన్నారు. దాణా, ఇతర ఖర్చులు పెరిగాయని, అయినా ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు అందలేదన్నారు.

ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక



మ్యాన జగదీశ్

బోయినపల్లి: మండలంలోని బూర్గుపల్లి గ్రామానికి చెందిన బీడీ కార్మికులు మ్యాన శారద భాస్కర్ రెండో కుమారుడు మ్యాన జగదీశ్ సోమవారం టీజీపీఎస్సీ విడుదల చేసిన తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫలితాల్లో హాస్టల్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఎంఎస్సీ, బీఈడీ చేసిన జగదీశ్ 2023 జూన్‌లో పరీక్ష రాశాడు. ఉద్యోగాల ఎంపిక జాబితాలో చోటు సాధించాడు. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన జగదీశ్‌ను గ్రామస్తులు అభినందించారు.

వీర్నపల్లి: మండల కేంద్రానికి చెందిన దార్ల లింగం, దేవ దంపతుల కుమార్తె జయ ప్రభుత్వం ప్రకటించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫలితాల్లో 4వ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా ఆమెను గ్రామస్తులు అభినందించారు.

నీటి సరఫరాలో ఇబ్బందులు తొలగిస్తాం

సాక్షి స్పందన

ఎల్లారెడ్డిపేట: మండలంలోని సింగసముద్రం ఆయకట్టు భూములకు నీటి సరఫరాలో ఇబ్బందులు తొలగిస్తామని ఇరిగేషన్‌శాఖ ఇంజినీరింగ్ అధికారులు సోమవారం ప్రకటనలో తెలిపారు. సాక్షిలో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఏటా పంటల సీజన్‌కు ముందు ఉపాధిహామీ ద్వారా కాల్వల్లో పూడికతీత, మొక్కలు తొలగింపు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ పంటల సీజన్ ముగియగానే కాల్వలను శుభ్రం చేసే పనులు చేపడతామని తెలిపారు. ప్రస్తుతం పంటలకు నీరు విడుదల చేశామని, రైతులు గండ్లు పెట్టవద్దని కోరారు. ఆయకట్టు పరిధిలో నీటి సరఫరాలో ఇబ్బందులు ఉంటే పరిష్కరిస్తామన్నారు.

సుదర్శన హోమం

ముస్తాబాద్: మండలంలోని గూడెంలో శ్రీఅండాళ్ పద్మావతి వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం ఆలయంలో సుదర్శన హోమం నిర్వహించారు. పూర్ణాహుతి, బలిహరణం, తీర్థ ప్రసాద వితరణ చేశారు. శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. సాయంత్రం రథంపై స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఉంచి, ఊరేగింపు నిర్వహించారు. ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్ చిట్నేని వెంకటేశ్వర్‌రావు, అధ్యక్షుడు గంభీరావుపేట బాలయ్య, అంజన్‌రావు, శ్రీనివాస్‌రావు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు



వీర్నపల్లి: ఇసుక తరలింపులో నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మారుతి రెడ్డి అన్నారు. సోమవారం ఇసుక అనుమతి కోసం రసీదులు ఇవ్వకముందే పలు ట్రాక్టర్లు రోడ్డుమీదకు రావడంతో ఇసుక ట్రాక్టర్ యజమానులతో మాట్లాడారు. తహసీల్దార్‌తో పోలీసులు సత్తయ్య, రెవెన్యూ సిబ్బంది శివకుమార్, భాస్కర్, సుదర్శన్, లక్ష్మీరాజంలు ఉన్నారు.





కూలిన కల్వర్టు.. రైతుల తిప్పలు

కోనరావుపేట: మండలంలోని కనగర్తి శివారులో పొలాలకు వెళ్లే దారిలో ఉన్న కల్వర్టు కూలిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నేళ్ల క్రితం ఉపాధి హామీ నిధులతో పంట పొలాలకు వెళ్లే దారిలో కల్వర్టు నిర్మించారు. రెండేళ్ల క్రితం కురిసిన వర్షాలకు కల్వర్టు రెండు పక్కల కొట్టుకుపోయింది. ఈ దారిగుండా ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు వెళ్లడం కష్టంగా మారడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి కల్వర్టును పునర్నిర్మించాలని కోరుతున్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి



ముస్తాబాద్: నృత్యం చేస్తున్న విద్యార్థినులు



సిరిసిల్ల ఎడ్యుకేషన్: నెహ్రూనగర్ పాఠశాలలో..

ముస్తాబాద్: విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని ఎంఈవో రాజిరెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని జెడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో సోమవారం పది విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రధానోపాధ్యాయుడు రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని కొలనూర్, కోనరావుపేట, ధర్మారం, బావుసాయిపేట గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కొలనూర్‌లో మాజీ సర్పంచ్ అబ్దుల్ రషీద్ విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో ఎంఈవో మురళినాయక్, ప్రధానోపాధ్యాయుడు శ్రీపతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: లింగన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంఈవో గంగారాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రాజారత్నం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు మల్లేశం, రాజు, రవీందర్, సలాం, హమీద్, కోటేశ్వర్, బాలచందర్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల ఎడ్యుకేషన్: పట్టణంలోని నెహ్రూనగర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భాగ్యరేఖ మాజీ కౌన్సిలర్ ఎర్ర వెంకట్రాజం, బొప్ప దేవయ్య, గర్దాస్ కృష్ణ హరి, జిందం మేఘన, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లి హైస్కూల్‌లో పదోతరగతి విద్యార్థులకు పాఠశాలలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

ముస్తాబాద్: మండలంలోని సేవాలాల్‌తండా, మొర్రాపూర్, తెర్లుమద్ది, నామాపూర్ తండాల్లో గుడుబా స్థావరాలపై సోమవారం దాడులు చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్సై శైలజ సిబ్బందితో దాడులు నిర్వహించగా 8 లీటర్ల సారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ముగ్గురిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని, బైండోవర్ ఉల్లంఘించి గుడుంబా తయారీ, విక్రయించిన ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా బెల్లం నిల్వలు చేసిన కిరాణ దుకాణాలపై దాడులు చేశామని, పలువురు కిరాణ దుకాణ యజమానులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు.

దివ్యాంగులకు కిట్లు పంపిణీ

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని బాలరాజుపల్లి పాఠశాలలో చదువుతున్న దివ్యాంగులకు సోమవారం పరికరాలను అందజేశారు. ఎంఈవో కిషన్, ప్రధానోపాధ్యాయుడు సదానందం, శ్రీకాంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కళాజాత



రుద్రంగి: వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం కళాబృందం సభ్యులు మండలకేంద్రంలోని పలు కాలనీల్లో కళాజాత నిర్వహించారు. పరిసరాల శుభ్రత, ఆరు గ్యారంటీలపై వివరించారు. స్వచ్ఛదనం, పచ్చదనంపై వివరించారు. కళాబృందం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

ముస్తాబాద్: మండలకేంద్రంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు ప్రముఖ వైద్యుడు చింతోజు రాజారాం వాటర్‌ప్లాంట్‌గా వితరణగా అందించారు. రూ.2లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను రాజారాం సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు రవీందర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్లటౌన్: బీడీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్ కోరారు. సోమవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పెరిగిన కరువు భత్యం ఎందుకు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం బీడీ కార్మికులపై చిన్నచూపు చూడొద్దన్నారు. పీడీఏ అమలుకై బీడీ కార్మికులు ఉద్యమిస్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జిందం రాంప్రసాద్, నాయకులు రాధ, రాజవ్వ, లక్ష్మి, గంగాజల, లక్ష్మి, మల్లయ్య, కమలాకర్, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా మట్టి తరలింపు !



వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని నాగాయపల్లి చెరువు నుంచి అనుమతులు లేకుండా సోమవారం మట్టి తరలించారు. మండలంలోని చాలా గ్రామాల నుంచి మట్టి తరలుతున్నా అధికారులు దృష్టి సారించడంలో విఫలమవుతున్నారన్న ఆరోపణలున్నాయి. ఈ విషయమై సంబంధిత అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదన ఆరోపణలున్నాయి. నూతనంగా నిర్మాణం చేసుకునే గృహ యజమాని మట్టి తరలించుకుంటే పట్టుకొని కేసులు నమోదు చేసే అధికారులు ఇలా మట్టి తరలిస్తే మాత్రం చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రూరల్ మండలంలోని మర్రిపల్లి, మల్లారం, నమిలిగుండుపల్లి, ఫాజుల్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి రోజూ మట్టి తరలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమంగా మట్టి తరలిపోకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ సుజాతను వివరణ కోరగా ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు.

ఆటో ఢీకొని యువతులకు గాయాలు

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని తాడూర్ చౌరస్తా వద్ద సోమవారం ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీకొట్టడంతో ఇద్దరు యువతులకు గాయాలయ్యాయి. సిద్దిపేటకు చెందిన నిహారిక (24), రుచిత (24) ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఆటో ఢీకొట్టింది. నిహారికకు తీవ్రగాయాలు, రుచితకు స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఇద్దరిని అంబులెన్స్‌లో సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై ఫిర్యాదు రాలేదని ఎస్సై బి.రామ్మోహన్ తెలిపారు.

సంక్షిప్త వార్తలు

- **కార్మికులకు ప్రతీనెల జీతాలు చెల్లించాలి**

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పారిశుధ్య కార్మికులకు ప్రతీ నెల వేతనాలు చెల్లించాలని బీజేపీ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ కోరారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. గత నాలుగైదు నెలలుగా పారిశుధ్య కార్మికులకు వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు.

- **కార్యవర్గం ఎన్నిక**

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి టౌన్ జాగృతి నూతన కార్యవర్గాన్ని సోమవారం మండల అధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వీవీ.రమణ, ఉపాధ్యక్షుడిగా తిరునహరి భానుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా జంగిపెల్లి భిక్షపతి, కోశాధికారిగా ఒగ్గు శివలింగం, సంయుక్త కార్యదర్శిగా వెంగళ రమేశ్ ఏకగ్రీవమయ్యారు. పలువురు జాగృతి నాయకులు పాల్గొన్నారు.

- **పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు**

ఇల్లంతకుంట: సీఎం రేవంత్‌రెడ్డిని దుర్భాషలాడుతూ సోషల్ మీడియాలో పోస్టులు చేసిన వ్యక్తిపై మండల ఎన్‌ఎస్‌యూఐ నాయకులు సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. మండల ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు జశ్వంత్ కుమార్, నాయకులు మచ్చ కుమార్, వంశీ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

- **20 నుంచి ఆధ్యాత్మిక ప్రవచనాలు**

సిరిసిల్లకల్చరల్ : గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో బీవైనగర్‌లోని శ్రీ భక్తాంజనేయస్వామి శివపంచాయతన దేవస్థానంలో ఈ నెల 20 నుంచి వివేక చూడామణిపై ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించనున్నట్లు హనుమాన్ పరివార్ అధ్యక్షుడు మోతీలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో కరపత్రం ఆవిష్కరించారు. ఐదురోజుల పాటు చిన్మయ బాలవిహార్ చిన్నారులతో భజన సంకీర్తనలు, అనంతరం ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

- **గజసింగవరంలో పోషణ్ మేళా**

గంభీరావుపేట: మండలంలోని గజసింగవరంలో ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పోషణ్ మేళా నిర్వహించారు. పోషకాహారంపై ఆటల పోటీలు, క్విజ్ నిర్వహించి ప్రతిభ చూపిన యువతీయువకులకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రామ ప్రత్యేకాధికారి హరిప్రియ, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఆశా కార్యకర్తలు జ్యోతి, సుమలత, అంగన్‌వాడీ టీచర్ మంగ, సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ రాజశేఖర్, పాల్గొన్నారు.

- **ఎమ్మార్పీఎస్ నాయకుల దీక్ష**

ఎల్లారెడ్డిపేట: ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే అమలు చేయాలని కోరుతూ మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. నాయకులు బక్కి నరసయ్య, ముక్క దేవయ్య, కనకరాజు, అందె లింగం, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ఐదోరోజు ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్ష శిబిరంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు, బట్టు శ్రీనివాస్, ఎస్ శంకర్, సురేశ్, మహేందర్, బొడ్డు వెంకటేశం, మంద రవి, పసుల వెంకటి, కుంటాల రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

- **పర్యావరణాన్ని కాపాడుకోవాలి**

చందుర్తి : ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం.. పర్యావరణను కాపాడుకుందామంటూ మండలంలోని సనుగుల ప్రాథమిక పాఠశాల, జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం ర్యాలీ చేపట్టారు. గన్నీ సంచులు చేత బూనీ ..ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ప్లాస్టిక్‌తో కలిగే అనర్థాలను అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు కట్కూరి ముఖేష్, రేగొండ సత్యనారాయణ, ఉపాధ్యాయులు గుర్రం మల్లారెడ్డి, అంబటి శంకర్, సురంపల్లి శ్రీనివాస్, మందాడి శ్రీనివాస్‌రెడ్డి, గంగాభవాని, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

- **డిమాండ్లు పరిష్కరించాలి**

ముస్తాబాద్: మాదిగలు, మాదిగ ఉపకులాల న్యాయమైన డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు అన్నారు. మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షకు సోమవారం గోపాల్‌రావు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఇక్కడ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మెట రాజు, మాదూరి కిషన్, సెస్ మాజీ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డి, సర్వర్, కోడె శ్రీను తదితరులున్నారు.

- **మొక్కలు నాటి సంరక్షించాలి**

ఎల్లారెడ్డిపేట: పర్యావరణ పరిరక్షణను అందరూ సామాజిక బాధ్యతగా గుర్తించాలని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్(టీఎస్‌ఎస్‌ఓ) రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ అన్నారు. కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయంలో టీఎస్‌ఎస్‌వో ఆధ్వర్యంలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఆర్‌ఐ శ్రావన్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, గౌతమి, లావణ్య, శిరీష, రఘు, సుధాకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

- **పల్లె దవాఖాన తనిఖీ**

చందుర్తి: మండలంలోని మూడపల్లి పల్లె దవాఖానను మండల వైద్యాధికారి వేదచారి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, మందులను తనిఖీ చేశారు, సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

- **ఆలయ చైర్మన్ల ఎన్నిక**

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపెల్లి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్‌గా సింగిరెడ్డి నారాయణరెడ్డి, గౌరీశంకరాలయం చైర్మన్‌గా సుధగోని వెంకటేశంగౌడ్‌ను గ్రామస్తులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులుగా పిల్లి బాలవ్వ, మిట్టపల్లి భాగ్యలక్ష్మి, బద్దం సుగుణ, పరుశురాంగారి లక్ష్మి, అచ్చయ్యగారి లచ్చిరెడ్డి, తాళ్లపెల్లి రమేశ్ గౌడ్, పొన్నాల శ్రీనివాస్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పీసు సంజీవరెడ్డి, సింగిరెడ్డి రమణారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు



ముస్తాబాద్: ముస్తాబాద్ పట్టణ శివారులోని దుబ్బాక రహదారిలో మూల మలుపు ప్రమాదకరంగా ఉంది. సింగిల్‌లైన్ రహదారిలో శాలివాహన కాలనీ మలుపు వద్ద బండరాళ్లు కూడా ఉన్నాయి. గతంలో ఇక్కడ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. ఆర్‌అండ్‌బీ అధికారులు ఎలాంటి హెచ్చరిక బోర్డులు, స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయడం లేదు. రహదారిని విస్తరించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : శాంతయ్య
ఆర్‌అండ్‌బీ డీఈఈ, సెల్‌నెంబర్: 9440818420.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

సమస్యలు పరిష్కరించాలని నిరసన



దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సిరిసిల్లటౌన్: అపరిష్కృత సమస్యలు వెంటనే పరిష్కరించాలని జీపీ కార్మికులు, ఎమ్మార్పీఎస్ నేతలు కోరారు. ఈ మేరకు సోమవారం సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ముందు వారు వేర్వేరుగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

నిరవధిక సమ్మెకు సిద్ధం..

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇప్పించాలని కోరితే జిల్లా ఉన్నతాధికారి తమను రాజకీయం చేయొద్దంటున్నారని జీపీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నల్‌దాస్ గణేశ్ ఆరోపించారు. ఈనెల 23లోపు పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని ఆయన హెచ్చరించారు. అధికారుల తీరుపై నిరసన తెలిపారు. నాయకులు బుర్ర శ్రీనివాస్, అంజయ్య, నర్సయ అనిల్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లు అమలుచేయాలి

ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఆవునూరి ప్రభాకర్ కోరారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు చేపట్టిన రిలేదీక్షలు సోమవారంతో ఎనమిదో రోజుకు చేరాయి. మొదట సిరిసిల్లలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కలెక్టరేట్ దీక్ష శిబిరం వద్దకు ర్యాలీగా వచ్చారు. నాయకులు ఖానాపురం లక్ష్మణ్, గుండ్రెడ్డి రాజు, సావనపెల్లి రాకేశ్, దొబ్బల ఆనంద్, బాలయ్య, ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, సంతోష్, చంద్రమౌళి, రాజనర్సు, శ్రీనివాస్, రాజయ్య, రంగయ్య, రాజు, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్, జగదీశ్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం



వేములవాడఅర్బన్: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



తంగళ్లపల్లి : మండెపల్లి చౌరస్తాలో క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సిరిసిల్లటౌన్: కాంగ్రెస్‌ది హేయనీయమైన చర్య అని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ అన్నారు. సోమవారం చేనేత చౌక్ వద్ద బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జగదీశ్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం చాలా దుర్మార్గమన్నారు. హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ జిల్లా నాయకులు అనిల్ గౌడ్, గాజుల మహేశ్, మట్టి తిరుపతి, ఆడిచర్ల సాయి, శ్రీరామ్, వంశీకృష్ణ,, వంశీకృష్ణ,అజయ్, గంగారాం, సాయి, ఆదిత్య, తేజ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ తెలంగాణ చౌక్‌లో బీఆర్‌ఎస్ నాయకులు మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. నాయకులు నిమ్మశెట్టి విజయ్, గొస్కుల రవి, రామతీర్థపు రాజు, నరాల శేఖర్, మారం కుమార్, తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు బీఆర్‌ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వరస కృష్ణహరి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మణ్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ సుభాష్, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, అఫ్సారున్నీసా, జబ్బర్, హసన్, కిషన్, బాల్‌రెడ్డి, నర్సాగౌడ్, వెంకట్‌రెడ్డి, సీతయ్య, తిరుపతి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండెపల్లి చౌరస్తాలో సోమవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మాజీ ఎంపీపీ పడిగెల మానస, పూసపల్లి సరస్వతి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ వెంకట రమణారెడ్డి, నాయకులు మాట్ల మధు, వలకొండ వేణుగోపాలరావు, అంకారపు రవీందర్, కోడి అంతయ్య, సురభి నవీన్ రావు, కుంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బోయినపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లిలో యూత్ కాంగ్రెస్ నాయకులు 50 మంది బీఆర్‌ఎస్‌లో చేరారని సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ మండల నాయకులు సోమవారం బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై మోతీరామ్‌కు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, ఏఎంసీ చేర్మెన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, వైస్ చేర్మెన్ నిమ్మ వినోద్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి జంగం అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి మహేశ్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు ఏనుగుల అనీల్‌కుమార్, ఇరువాల మహేందర్ తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ పై అక్రమ కేసులు సహించం

బీఆర్‌ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. వెంకట్రావుపల్లిలో కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన యువకుల విషయం జీర్ణించుకోలేక మాజీ సర్పంచ్ బూర్గుల నందయ్యపై అక్రమ కేసు పెట్టడం ఏమిటన్నారు. ఆయనవెంట బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి గుంటి శంకర్, ముద్దం రవి, నల్లగొండ అనిల్, భీమనాథుని రమేశ్, నాగుల శ్రీనివాస్, బొజ్జ ప్రభాకర్, బత్తిని కమల్, సాగర్, మధు తదితరులు ఉన్నారు. ఈ విషయమై ఎస్సై పృథ్వీధర్ గౌడ్ వివరణ కోరగా కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు విచారణ నిమిత్తం నందయ్యను పిలిపించి వదిలిపెట్టినట్లు తెలిపారు.

లెప్రసీ సర్వే ప్రారంభం

ఇల్లంతకుంట: మండలంలోని పలుగ్రామాల్లో ఈనెల 30 వరకు లెప్రసీ సర్వేను నిర్వహిస్తున్నట్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జీవన జ్యోతి తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపర్‌వైజర్ శోభ పాల్గొన్నారు